@netifocusnews @focustv

http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || ఆదివారం 28, జూలై 2024 || పేజీలు: 04

# వాడీవేడిగా అసెంబ్లీ సమావేశాలు..

## సీఎం రేవంత్, హరీష్‌రావు మధ్య మాటల యుద్ధం

### హరీష్‌రావు వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 27:

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నాడు వాడీవేడిగా నడిచాయి. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. హరీష్ చేసిన వ్యాఖ్యలు, ప్రశ్నలపై ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పాలని.. ప్రభుత్వం ప్రజల లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. ఆరు గ్యారంటీలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయింపులు పెంచారు.. కానీ అసలు బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే దోకా పార్టీగా మారిపోయిందని హరీష్ విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం మా గొంతు నొక్కుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ఉదయం సభను తప్పుదోవ పట్టించారు. ముఖ్యమంత్రికి తొందరపాటు ఎక్కువ. దానివల్ల ఆ కుర్చీ ప్రతిష్ఠ తగ్గుతుంది. సీఎం చెప్పినదాంట్లో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని లేదు..?. మోటార్లకు మీటర్లు పెడితే %ఫీ=దీవీ% పరిమితి పెంచుతామని కేంద్రం లేఖ రాసింది. 6వేల కోట్ల రుణం తీసుకునే అవకాశం ఉన్నా రైతుల కోసం మేము తిరస్కరించాం' అని హరీష్ రావు అసెంబ్లీ వేదికగా చెప్పుకొచ్చారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మేము మోటార్లకు మీటర్లు పెట్టం. మా సీఎం మీటర్లు పెడతామని ఎక్కడైనా చెప్పారా?' అని హరీష్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఇందుకు మళ్లీ స్పందించిన హరీష్.. 'భట్టి మాటలు వింటే మిగతా 2లో..



## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

- ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్రపతి భవన్..
- ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్రకు..
- జిష్ణు దేవ్.. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి
- బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ సేవలు
- రాజకుటుంబ నేపథ్యం.. అయోధ్య ఉద్యమంలో పాత్ర
- దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

2



# ఎత్తిపోతలు ప్రారంభం

## నండి మేడారంలో 4, 6వ మోటార్లు ఆన్


పెద్దపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 27:

కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్-2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం వరకు మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు తరలిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని కేటీఆర్ చెప్పిన సంగతి తెలిసిందే. కాలంతో పోటీ పడుతూ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించిందని గుర్తుచేశారు. తెలంగాణలో మళ్లీ కరువు అనే మాట వినపడకూడదనే కేసీఆర్ ముందుచూపు, అఖండమైన సంకల్పబలం, దైవబలంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకున్నామని చెప్పారు. కాళేశ్వరం కామధేనువు, కల్పతరువు లాంటి ప్రాజెక్టు అని కొనియాడారు. వంద విభాగాలు ఉండే కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక చిన్న సంఘటన పట్టుకుని మేడిగడ్డలో జరిగిన దానిని భూతద్దంలో చూపించి మొత్తం ప్రాజెక్టును బద్నాం చేసి, రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూశారని మండిపడ్డారు. ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయని, అనవసరంగా రాజకీయ రచ్చ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం కలిసికట్టుగా పనిచేద్దామని కోరారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ చేశారా? అని అధికారులును అడిగితే రెగ్యులర్‌గా జరిగేవేనని, ఎలాంటి ఇబ్బందులు లేవని తమతో చెప్పారని కేటీఆర్ వివరించారు.

## 31న డీఏవో పరీక్షల ప్రాథమిక కీ విడుదల

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 27:

డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్(డీఏవో) పోస్టులకు సంబంధించిన పరీక్షల ప్రాథమిక 'కీ'ని ఈనెల 31న విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు మిగతా 2లో..



## ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చిన తర్వాతే ఓట్లడుగుతాం

- ఈ నాలుగేళ్లలో మెట్రోను పూర్తి చేసే బాధ్యత మాదే
- అవసరమైతే అక్బరుద్దీన్‌ను కొండగల్‌లో గెలిపిస్తా..
- డిప్యూటీ సిఎంను చేస్తాం టూ..రేవంత్ ఆసక్తికర ప్రకటన
- ఎంఐఎంలో సంతోషంగా ఉన్న నంటూ అక్బర్ సమాధానం

2





# వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్

## ఇంటింటికి తాగునీరు, విద్యుత్‌పై చర్చ

- రాష్ట్రాల సహకారంతోనే సాధ్యం
- నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్
- ప్రధాని మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ
- పలు రాష్ట్రాల సిఎంల గైర్హాజరు.. మమత వాకౌట్
- వివరాలు వెల్లడించిన సిఇఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 27:

వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం మిగతా 2లో..



## నీతి ఆయోగ్ భేటీని బహిష్కరించడం తప్పు

- తెలంగాణలో వేలకోట్ల రోడ్ల ప్రాజెక్టులు చేపడుతున్నాం
- రేవంత్ తీరుపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఆగ్రహం

2

నేటి ఫోకస్ న్యూస్



# గరంగరంగా అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి..)

మా సీఎం మీటర్లు పెడతామని ఎక్కడైనా చెప్పారా?' అని హరీష్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఇందుకు మళ్లీ స్పందించిన హరీష్.. 'భట్టి మాటలు వింటే గోబెల్స్ ఉరేసుకునే వారు. బీర్ మీద పన్నులు వేస్తాం అని బడ్జెట్‌లో పెట్టారు. ధరలు పెంచి పేదల రక్త మాంసాలు పెంచుతామని చెప్పారు' అనే విషయాన్ని గుర్తు చేశారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ' హరీష్ రావు ఆవు కథ మొదలు పెట్టారు. ఆయనే రిప్లై ఇస్తున్నారు' అని చెప్పుకొచ్చారు. ఈ మొత్తం వ్యవహారంపై మళ్లీ హరీష్ స్పందించాల్సి వచ్చింది. ' 90లక్షల రేషన్ కార్డులు ఉంటే 500గ్యాస్ సిలిండర్ 40లక్షల మందికే ఇచ్చారు. ఉచితంగానే చేయాలని ప్రతిపక్షంలో ఉండగా రేవంత్, భట్టి, ఉత్తమ్ అన్నారా లేరా..? పేదలకు ఉచితంగా చేయాలి. ఉపాధి హామీ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. కేంద్రం నుంచి వచ్చిన ఫైనాన్స్ కమిషన్ బిల్లులు పంచాయితీలకు ఎప్పటిలోగా విడుదల చేస్తారో చెప్పాలి. నియోజక వర్గానికి3500 ఇండ్లు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట కూడా ఇవ్వాలి' అని అసెంబ్లీ వేదికగా హరీష్ డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం ఎత్తిపోతలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

కల్పతరువు లాంటి ప్రాజెక్టు అని కొనియాడారు. వంద విభాగాలు ఉండే కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక చిన్న సంఘటన పట్టుకుని మేడిగడ్డలో జరిగిన దానిని భూతద్దంలో చూపించి మొత్తం ప్రాజెక్టును బద్నాం చేసి, రాజకీయంగా ప్రయోజనం పొందాలని చూశారని మండిపడ్డారు. ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయని, అనవసరంగా రాజకీయ రచ్చ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం కలిసికట్టుగా పనిచేద్దామని కోరారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ చేశారా? అని అధికారులును అడిగితే రెగ్యులర్‌గా జరిగేవేనని, ఎలాంటి ఇబ్బందులు లేవని తమతో చెప్పారని కేటీఆర్ వివరించారు.

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ




**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై 27:** తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన ఈయన.. ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో రానున్నారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. 2018–23 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, త్రిపుర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. కాగా, తెలంగాణతో పాటు దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి భవన్ శనివారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మరో మూడు రాష్ట్రాల గవర్నర్లను వేరే రాష్ట్రాలకు బదిలీ చేశారు. హరిబాబు కిషన్‌రావ్ బాగ్డే (రాజస్థాన్), ఓం ప్రకాశ్ మాథుర్ (సిక్కిం), సంతోష్ కుమార్ గాంగ్వార్ (జారండ్), రమెన్ దేఖా (ఛత్తీసగఢ్), సీహెచ్ విజయశంకర్ (మేఘాలయ)లను గవర్నర్లుగా నియమిం చింది. కాగా, ప్రస్తుతం జారండ్ గవర్నర్‌గా తెలంగాణ అదనపు బాధ్యతలతో ఉన్న సీపీ రా ధాకృష్ణన్‌ను మహారాష్ట్ర గవర్నర్‌గా పంపారు. అసోం గవర్నర్ గులాబ్ చంద్ కతారియాను పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు. సిక్కిం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను అసోం గవర్నర్‌గా పంపుతూ.. మణిపూర్ బాధ్యతలు అప్పగించారు.

# 31న డీఏవో పరీక్షల ప్రాథమిక కీ విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్‌తో పాటు ప్రిలిమినరీ కీని ఈనెల 31 నుంచి వచ్చే నెల 30 వరకు వెబ్‌సైట్‌లో అందుబాటు లో ఉంచుతామని, కీపై అభ్యంతరాలను ఆగస్టు 1 నుంచి 5 లోపు తెలియజేయాలని అధికారులు సూచించారు. కాగా,వచ్చే నెల 8 నుంచి ఎడ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఈనెల 31న అధికారులు నోటిఫికేషన్‌ను జారీ చేస్తారు. వచ్చేనెల 8 నుంచి 20 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు, 22, 23 తేదీల్లో వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పిస్తారు. ఆగస్టు 30న సీట్లను కేటాయిస్తారు. మరోవైపు పీజీఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియను ఆగస్టు 7 నుంచి చేపట్టనున్నారు.



# వచ్చే 25ఏళ్లలో వికసిత భారత్

(మొదటి పేజీ తరువాయి..)

అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే

సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ –2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరపున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా



కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా.. తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. అంతే నామైక్‌ను మ్యూట్ చేసేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం 5 నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. విపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వక పోవడం అవమానకరం' అని సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం దీదీ విలేకరులతో అన్నారు.ఇక ఈ భేటీని విపక్ష పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు బాయ్‌కాట్ చేశారు. వీరిలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఎంకే స్టాలిన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, భగవంత్ మాన్, సుఖ్‌విందర్ సింగ్ సుఖు ఉన్నారు. తాను నీతి ఆయోగ్ భేటీకి హాజరు కాలేనని కేరళ సీఎం విజయన్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు.

# నీతి ఆయోగ్ భేటీని బహిష్కరించడం తప్పు

- తెలంగాణలో వేలకోట్ల రోడ్డు ప్రాజెక్టులు చేపడుతున్నాం
- రేవంత్ తీరుపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి ఆగ్రహం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై 27:** వికసిత్ భారత్ దిశగా అద్భుతమైన బడ్జెట్‌ను మోదీ సర్కారు ప్రవేశ పెట్టిందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేదల సాధికారత కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. ఈ బడ్జెట్‌లో పేదల అభ్యుదయానికి పెద్దపీట వేశాం. రైతుల పంటకు కనీస మద్దతు ధర కల్పించే దిశగా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత స్కీం ప్రధాన మంత్రి గరీభ్ కల్యాణ్ యోజన. ఉత్పాదకత, వ్యవసాయం, యువతకు ఉపాధి వంటి ప్రధాన అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చాం. గతంలో తెలంగాణలో భారాస ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేయలేదు. ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయలకుపైగా రైల్వే బడ్జెట్‌ను తెలంగాణకు కేటాయించాం. 48 వేల కోట్ల రూపాయల రోడ్డు ప్రాజెక్టులు తెలంగాణలో చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే మరిన్ని రోడ్ల విస్తరణ చేస్తాం. రామగుండం ఎరువుల కర్మాగారం తిరిగి ఓపెన్ చేశాం. సీఎం నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదు. ముఖ్యమంత్రికి ఏవైనా విభేదాలు ఉంటే.. తన అభిప్రాయాన్ని నీతి ఆయోగ్ సమావేశానికి హాజరై తెలపాల్సి ఉందని సూచించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించటంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో కేంద్రమంత్రి శనివారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రహ్లాద్ జోషి చర్చించారు. అనంతరం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్‌ఎస్ పార్టీపై ప్రహ్లాద్ జోషి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో ఏపీ, తెలంగాణకు కలిపి రూ.5 నుంచి 6 వేల కోట్లు మాత్రమే గ్రాంట్లు వచ్చాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రూ.26వేల కోట్లను గ్రాంటుల రూపంలో ఇచ్చిందని తెలిపారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాజకీయాల కోసం అబద్ధాలు చెప్పిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మాదిరి వ్యవహరిస్తే.. కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తప్పులను సరిచేసుకోవాలని ప్రహ్లాద్ జోషి హితవు పలికారు.

# భేటీ నుంచి మమత వాకౌట్

- తను మాట్లాడకుండా మైక్ ఆఫ్ చేశారని ఆరోపణ
- నిధుల గురించి ప్రస్తావిస్తే ఇలా చేస్తారా..అని మండిపాటు


**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై 27:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నీతి ఆయోగ్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్ చేశారని ఆరోపిస్తూ ఆమె సమావేశం నుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపారని, రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంభించగానే వారు నా మైక్ ఆపేశారు. నేను మాట్లాడకుండా అడ్డుకున్నారు. ఎందుకు వివక్ష చూపుతున్నారని నేను ప్రశ్నించాను. విపక్షాల నుంచి హాజరైంది నేను ఒక్కదాన్నే. నన్నొక్కదాన్ని కూడా వారు ఆపారు. మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమే అని మమత ఆరోపించారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందికే వస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై భాజపా స్పందించింది. విపక్షాలకు చెందిన కొందరు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్‌ను ఒక వేదికగా మార్చుకున్నారని అన్నారు.

# ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ఓట్లు అడుగుతాం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై 27:** తెలంగాణ అసెంబ్లీలో చర్చ దుమ్మురేపేలా రసవత్తరంగా సాగింది. గత పదేళ్లలో లేని చర్చలు, మాట్లాడే అవకాశాలు కనిపించాయి. విపక్షాల విమర్శలు.. ప్రభుత్వం కౌంటర్.. ఇలా వాడీవేడిగా బడ్జెట్ పై వాదోపవాదాలు కొనసాగుతున్నాయి.. ఈ తరుణంలోనే.. శనివారం నాడు అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకి బంపర్ ఆఫర్ ఇచ్చారు.. అది కూడా డిప్యూటీ సీఎం పదవితోపాటు.. ఏకంగా తన పక్కనే కూర్చొబెట్టు కుంటానంటూ పేర్కొన్నారు. దీనికి స్పందించిన అక్బరుద్దీన్ తాను ఎంఐఎం పార్టీలో సంతోషంగా ఉన్నానంటూ వ్యాఖ్యానించారు.. అసెంబ్లీలో ఏం జరిగిందో పరిశీలిస్తే.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పదేళ్లు సమయం ఇచ్చారని.. తమకు నాలుగేళ్ల సమయం ఇస్తే చాంద్రాయణగుట్ట మెట్రో స్టేషన్ లో మిమ్మల్ని ఓటు అడుగుతానంటూ పేర్కొన్నారు. తాను గతంలో ఓబీసీ వ్యక్తికి టికెట్ ఇచ్చానని.. తమకు కూడా ఓబీసీలపై ప్రేమ ఉందని.. ఎంఐఎం అతని గెలుపు కోసం సహకరించాలంటూ కోరారు.. ఈ క్రమంలో.. అక్బరుద్దీన్ స్పందిస్తూ తాము ఎటువెళ్లాలంటూ ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీఫామ్‌పై కొడంగల్ నుంచి అక్బరుద్దీన్ పోటీ చేస్తే గెలిపించే బాధ్యతను తీసుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా ఉండి ఆయనను గెలిపిస్తానని తెలిపారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎంగా అక్బరుద్దీన్‌ను తన పక్కనే కూర్చోబెట్టుకుంటానని చెప్పారు. అయితే, రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ.. మజ్లిస్ పార్టీలో తాను సంతోషంగా ఉన్నానని తెలిపారు. చివరి శ్వాస వరకు ఎంఐఎం పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇద్దరూ సరదాగా మాట్లాడుకోవడంతో సభలో నవ్వులు విరిశాయి.. ఓ వైపు సీఎం.. మరోవైపు ఎంఐఎం ఎ÷–లోర్ లీడర్ వ్యాఖ్యలను అందరూ ఆసక్తిగా వింటూ నవ్వుకున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ అభివృద్ధిపై మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలును తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. నగరంలో మెట్రో ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం మైట్రో రైలును నిర్లక్ష్యం చేసింది. మేం హైదరాబాద్‌కు తీసుకురాగలిగాం. కానీ గత ప్రభుత్వం ఓల్డ్ సిటీకి మెట్రోను తీసుకురావడంలో పూర్తిగా విఫలమైంది. అసెంబ్లీ వేదికగా మాటిస్తున్నాను. ఈ ప్రభుత్వం గడువు ముగిసేలోగా ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొస్తాం. మెట్రోలోనే వచ్చి ఓల్డ్ సిటీలో ఓట్లు అడుగుతాం. ఒకవేళ అలా జరగని పక్షంలో వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని కాంగ్రెస్ తరపున కొడంగల్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయిస్తాం. కాంగ్రెస్ బీఫారమ్ మీద పోటి చేయించి, అక్బరుద్దీన్ ను గెలిపించుకుంటాం. ఆపై డిప్యూటీ సీఎంగా పదవిలో కూర్చోబెడతాం' అని వ్యాఖ్యానించారు.ఇందులో ఏ సందేహం వద్దు. ఫలక్ నుమా నుంచి చాంద్రాయణ్ గుట్ట వరకు రూ.2675 కోట్లు ఖర్చు పెట్టి మెట్రో రైలు పూర్తి చేస్తాం. భూ సేకరణ పక్రియ సైతం జరుగుతోంది. గౌలిగుడ బస్టాండ్ నుంచి ఫలక్ నుమ, ఫలక్ నుమ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో రైలు తీసుకొచ్చి చూపిస్తామని' సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎంఐఎం ఎమ్మెల్యే అకర్బరుద్దీన్ కు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.

# ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి

- వెంకటగిరిలో పోకిరీల ఆట కట్టించండి
- ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం
- ఆర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు



**అమరావతి, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై 27:** ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు. తనకు వచ్చిన దరఖా స్తులను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'జనవాణి – జనసేన – భరోసా' పేరిట పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి అని పోలీసులు ఆదేశించారు. తిరు పతిలో జులాయిల ఆట కట్టించండని అన్నారు. ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం జారీ చేశారు. ఆర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధి త శాఖలకు పంపి, పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. అర్జీల స్వీకరణలో భాగంగా శనివారం నాడు జనసేన పార్టీ కార్యాల యంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దీంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. జనసేన కార్యాలయంలో ఈరోజు కొన్ని దరఖాస్తులను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. అయితే వెంకటగిరిలో మహిళలు, వృద్ధులను వేధిస్తున్నారంటూ ఓ మహిళ పంపిన అర్జీ పవన్‌ను కదిలించింది. వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్– తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలి స్తున్నారు. ఉదయం నుంచి డిప్యూటీ సీఎం తన కార్యాలయ సిబ్బందితో కలసి ప్రతి అర్జీని చదువుతున్నారు. పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన దరఖాస్తులతో పాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతో పాటు, సమస్య తీవ్రతను బట్టి అధికారులతో పవన్ మాట్లాడుతున్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలిపిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలిం చింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్‌లపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఎదుట బాధితురాలు వాపోయారు. సదరు యువ కుల వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఆడ పిల్లలు, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు.





# రైతులకు లాభసాటి సేద్యంపై అవగాహన కల్పించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

రైతులు ఆధునిక పద్ధతులలో లాభసాటి సేద్యం చేసేందుకు ప్రతి రైతుకూ వ్యవసాయ విస్తీరణాధికారి సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ గంజిలో గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేయడానికి వచ్చిన పానగల్ మండలం కొత్తపేట గ్రామ రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంత పొలం ఉంది, ఏ పంట వేస్తున్నారు, ఏ రకమైన మందులు వాడుతున్నారు, ఎకరాకు ఎంత మోతాదులో రసాయనిక ఎరువులు వాడుతున్నారు అని రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు సమాధానాలను ఇచ్చిన రైతులకు ఇవన్నీ మీకు ఎవరు చెప్పారు? మీ వ్యవసాయ విస్తిర్ణాధికారి మీకు సలహాలు సూచనలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రతి క్లస్టర్‌లో వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు చేయాలని, ఇదే విషయమై మండల వ్యవసాయ అధికారులు మండల స్థాయి సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎరువుల నిల్వలు, రిజిస్టర్ పరిశీలించారు. రిజిస్టర్ లో ఉన్న నిల్వలు ఈ పాస్ యాప్ లో ఉన్న నిల్వలతో సరిపోల్చి చూశారు.



అనంతరం పానగల్ మండలం అన్నారం గ్రామం చేరుకొని ఎక్కడ రైతులతో వ్యవసాయ విస్తీర్ణాధీకారి క్రాప్ బుకింగ్ చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. బాలయ్య రైతు తన 4 ఎకరాల పొలంలో వరి సాగుచేయడాన్ని క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలి..**

పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గర్భిణీలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. రిజిస్టర్లు పూర్తిస్థాయిలో లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గర్భిణీ మహిళకు మొదటి త్రైమాసికంలోనే ఎ.ఎన్.సి. పరీక్షలు చేసి ఆన్లైన్ తో పాటు రిజిస్ట్రారులో నమోదు చేయాలని, సుమారుగా ప్రసవం జరిగే తేదీలను సైతం నమోదు చేయాలని సూచించారు. రోజుకు ఎంతమంది ఒ.పి లు వస్తున్నారు, టి. హబ్ వాహనం ఎన్ని గంటలకు వస్తుంది, రక్త పరీక్షల రిపోర్టు ఎప్పుడు ఇస్తున్నారు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిలువలు పరిశీలించి ఏమైనా లోటు ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గదిలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటారు.

**అమ్మ ఆదర్శ పాటశాల పనులు త్వరగా పూర్తి చేయాలి..**

పానగల్ మండలం అన్నారం తాండా లో ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాటశాల పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనిలో నాణ్యత పాటించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, ఏ . ఈ.ఒ లు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమళ, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచాలి

◆ పభుత్వ పాఠశాలలో ఇందిరా వన్యప్రభ అనే కార్యక్రమంలో భాగంగా 200 మొక్కలు నాటారు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 27:**

పరవస్తు గ్రేట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మరియు రామ్కీ ఫౌండేషన్ వారి సహకారంతో తిరుమలగిరి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఇందిరా వన్యప్రభ అనే కార్యక్రమం చేపట్టి మొక్కలు న నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కంటోన్మెంట్ సానిటరీ సూపరింటెండెంట్ మహేందర్, ఇన్స్పెక్టర్ అమిత్, దప్పుదర్ రాజేష్, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గూడూరి షద్రక్, హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ... మొక్కలు నాటడం ద్వారా






ఆక్సిజన్ తో మనుషులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. పాఠశాల ఆవరణంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాఠశాల, త్రిశూల్ పార్క్, బొల్లారంలో దాదాపు 200 మొక్కలు నాటి మొక్కలను సంరక్షిస్తామని తెలిపారు. ఇందిరా వన్య ప్రభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ మధుకర్ స్వామి, దీప్తి, ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ విష్ణువర్ధన్ రెడ్డి, సుప్రద, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం కవిత, త్రిశూల్ పార్క్ హెచ్ఎం విక్రమాదిత్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

◆ రాయిగడ్డలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫోకస్ న్యూస్:**

వనపర్తి పట్టణంలోని ఒకటవ వార్డుకు చెందిన డిసిసి కార్యదర్శి రాగి వేణు, ఆయన తనయుడు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్ కుమార్ ల ఆధ్వర్యంలో శనివారం నాడు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాయిగడ్డకు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయిగడ్డ వీధిలో అధికంగా ముదిరాజ్ బిడ్డలు ఉన్నారని వారిని బి సి డి గ్రూపు నుంచి ఏ గ్రూపులోకి మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్ర క్యాబినెట్లో ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి దక్కనుందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థికి భారీ ఓట్లు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, పట్టణ మాజీ అధ్యక్షులు న్యాయవాది కిరణ్ కుమార్, నాయకులు చెన్న రాములు, కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్దన్, బాబా, దాసరాజుల భాస్కర్, గడ్డం వినోద్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సేవా కార్యక్రమాలలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ నేత రావుల సతీష్

◆ 15ఏళ్ల లోపు పిల్లలకు జేఈ వ్యాక్సినేషన్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 27:**


దోమకాటు వల్ల సంక్రమించే మెదడు వాపు వ్యాధి సోకకుండా, తల్లిదండ్రులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, బిఆర్ఎస్ నేత రావుల సతీష్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో 5వ వార్డు కాక కూడా అంబేద్కర్ కమిటీ హాల్ లో, రావుల సతీష్ సహకారంతో వైద్య ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల సతీష్ మాట్లాడుతూ... దోమ కాటు వల్ల అనేక మంది పిల్లలు వ్యాధులకు గురవుతున్నారని, వైద్యఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో 9 నెలల పిల్లల నుండి 15 సంవత్సరాల పిల్లల వరకు జేఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించామాని తెలిపారు. స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను చేపడుతున్న రావుల సతీష్ ను స్థానిక నేతలు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ఫర్ దళిత స్టడీస్ ఆధ్వర్యంలో
# శిక్షణ తరగతులు విజయవంతం

**ఫోకస్ న్యూస్, బోరబండ కంటోన్మెంట్–జూలై 27:**

ఆధునిక పరికరాలతో ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందుతుందని, టెక్నాలజీతో పాటు నేటి యువత ముందుకు వెళ్లాలని, సెంట్రల్ ఫర్ దళిత్ స్టడీస్ చైర్మన్, ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ నెట్వర్క్ వ్యవస్థాపకులు మల్లెపల్లి లక్ష్మయ్య అన్నారు. శనివారం నాడు బోరబండలోని సెంట్రల్ ఫర్ దళిత్ స్టడీస్ వేదికగా మల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రొఫెషనలిజం మరియు డిజిటల్ మీడియా ఫర్ సోషల్ చేంజ్ అనే అంశంపై ఒక్కరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. మొదటగా అంబేద్కర్ కు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హార్వార్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సందీప్, సిడిఎస్ వైస్ చైర్మన్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కృష్ణ, డాక్టర్ వినోద్ మిశ్రా, తెలంగాణ టుడే ఎడిటర్ కృష్ణారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డిజిటల్ మీడియా మరియు మార్కెటింగ్ జర్నలిజంపై, డిజిటల్ ఎక్స్పిరియన్స్ జర్నలిజంపై, డిజిటల్ మీడియా ఫర్ సోషల్ చేంజ్ లపై జర్నలిస్టులకు ఎంతో అవగాహన కలిగే విధంగా ప్రొజెక్టర్ తో శిక్షణ తరగతులు నిర్వహించారు. మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ... భవిష్యత్తు అంతా డిజిటల్ మీడియా పైనే నడుస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులు సమాజంలో జరిగే పాజిటివ్ వార్తల పైన ఎక్కువ ఫోకస్ చేయాలని తెలిపారు. సంక్షేమ హాస్టల్, హాస్పిటల్స్, తదితర వాటిపై పాజిటివ్ వార్తలు కూడా రాస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. హైదరాబాద్ కు చెందిన లక్ష్మీనారాయణ ను ఐడిజెఎన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా, మల్లెపల్లి లక్ష్మయ్య నియమించారు. శిక్షణ తరగతులు అయిపోయిన అనంతరం జర్నలిస్టులకు మల్లెపల్లి లక్ష్మయ్య ప్రొఫెసర్లతో కలిసి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐడిజెఎన్ కన్వీనర్ జనార్ధన్ మంద, కో–కన్వీనర్ సంజీవ్, హైదరాబాద్ విలేకరులు మీసాల ఎల్లేష్, సువర్ణ, తెలంగాణ జిల్లాల నుండి దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.






# స్మిత సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

**పెద్ద వంగర, (నేటి ఫోకస్ న్యూస్ సైదులు ప్రతినిధి)–జూలై 27:**

దివ్యాంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగుల సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలి, పాలకుర్తి నియోజకవర్గం వికలాంగుల అధ్యక్షురాలు శివరాత్రి సుగుణ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సోమ రాములు, పెద్దవంగర మండల వికలాంగుల అధ్యక్షులు ముసుకు శోభన్, సహ కార్యదర్శి జిలకర సైదులు, కోశాధికారి ఆలకుంట్ల రేణుక, ప్రధాన కార్యదర్శి జంపాలపరమేష్, ఉమా దివ్యాంగులు పాల్గొన్నారు



# కమాన్ ప్రారంభించిన మేయర్ తోటకూర అజయ్ యాదవ్

◆ డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్

**నేటి ఫోకస్ న్యూస్ ,బోడుప్పల్:**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మరియు డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో న్యూ భవాని నగర్ కాలనీ కమాన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్, మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అదేవిధంగా న్యూ భవాని నగర్ కాలనీ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించే దిశగా పనిచేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో, సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు






# సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ల దిశా నిర్దేశం చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి

**దేవరుప్పుల, (నేటి ఫోకస్ న్యూస్ సైదులు ప్రతినిధి)–జూలై 27:**

మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అధ్యర్యంలో నిర్వహించిన సోషల్ మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ ఫలాలను ప్రజలకు నిత్యం తెలియజేయాలని,ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందని,భూమిలేని రైతు కూలీలకు ప్రతిఏటా 12 వేల రూపాయలు ఇస్తుందని,రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని,ప్రతి రైతు ముఖంలో సంతోషం కనబడుతుందని,త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ పాల్గొన్నారు.



# శాంతి భద్రతలను సమన్వయంతో పటిష్టం చేద్దాం: ఎస్పి గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కలిసి పని చేద్దామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వివాహ సెలవుల అనంతరం శుక్రవారం విధుల్లో చేరిన కలెక్టర్ ఆదర్శ్ సురభిని నూతన ఎస్పీ గిరిధర్ శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిరువురూ కాసేపు ముచ్చటించారు. పరిపాలనాపరంగా మీరు, శాంతి భద్రతల పరంగా మేము సమన్వయంతో జిల్లాను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు పరస్పర సహకారంతో ముందుకెళ్దామని చర్చించారు.

నేటి ఫోకస్ న్యూస్



# మిస్టర్ బచ్చన్ టీజర్ నేడే..

మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు.




# యానిమల్‌తో చాలా నేర్చుకున్నా: త్రిప్తి

యానిమల్‌'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు.



# అక్టోబర్ 4న జపాన్‌లో హనుమాన్ రిలీజ్

తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్' సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న అక్కడి ఈ చిత్రం అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మతాజాగా ట్వీట్ చేశారు. 'విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడి వారికి వినోదాన్ని పంచనుంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుందని పేర్కొన్నారు. దీనికి హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి తీసిన ఈ చిత్రంలో తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతా అయ్యర్ కథానాయికగా నటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో ఈ సినిమా విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు అని ప్రశాంత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.




# యానిమల్ సినిమాను వీడని విమర్శలు

- క్షమించాలి.. మరోమారు
- ఇలాంటివి చేయనన్నా
- నటుడు రణ్‌బీర్ కపూర్ స్పందన

'యానిమల్' విడుదలై చాలా రోజులైనప్పటికీ సినీ ప్రముఖులు ఇంకా విమర్శలు చేస్తున్నారు. తీవ్ర హింస, పలు సన్నివేశాల్లో స్త్రీని తక్కువగా చూపించడం ఏం బాగోలేదని ఇటీవల జావేద్ అక్తర్ మరోసారి అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తన చిత్రానికి వస్తోన్న నెగెటివిటీపై రణ్‌బీర్ కపూర్ తొలిసారి స్పందించారు. ఇది విడుదలయ్యాక.. తాను ఇలాంటి చిత్రంలో నటించడం తమకు ఏమాత్రం నచ్చలేదని పలువురు సినీ ప్రముఖులు చెప్పారన్నారు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసమే ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. కాకపోతే అది తప్పుగా అర్థమైంది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా నెగెటివిటీని ఎక్కువగా వ్యాప్తి చేస్తుంది. కొంతమంది వ్యక్తులు మాట్లాడుకోవడానికి ఏదో ఒక అంశం కావాలి. అందుకే వాళ్లు ఇదొక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని కామెంట్స్ చేశారు. అది నిజం కాదు. అయినప్పటికీ ప్రజల్లోకి ఆ భావన వెళ్లిపోయింది. ఇది విడుదలయ్యాక చాలామందిని కలిశా. ఇందులో నటించకుండా ఉండాల్సింది. నువ్వు యాక్ట్ చేయడం మమ్మల్ని బాధించింది అని చెప్పారు. అలా చెప్పిన వారిలో చాలామంది పరిశ్రమకు చెందినవారే. 'క్షమించాలి. మరోసారి ఇలాంటి సినిమా చేయను' అని బదులిచ్చా. వారి అభిప్రాయాలతో ఏకీభవించను. ప్రస్తుతం గొడవలు పెట్టుకునే దశలో లేను. నా వర్క్ నచ్చలేదని చెబితే.. తదుపరి చిత్రానికి కష్టపడి వర్క్ చేస్తా అని చెబుతా అని రణ్‌బీర్ తెలిపారు. ఇప్పటివరకూ రొమాంటిక్, ప్రేమకథా చిత్రాల్లో నటించా. గుడ్‌బాయ్ రోల్స్ పోషించా. ఈ కథ విన్నప్పుడు భయపడ్డా. బోల్డ్, అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉందనిపించింది. ప్రేక్షకులు అంగీకరిస్తారా? లేదా? అని టెన్షన్‌కు గురయ్యా. ఇది విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా.. విశేష అభిమానాన్ని సొంతం చేసుకున్నానని తెలిపారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. రష్మిక కథానాయిక. త్రిప్తి డిమ్రి కీలక పాత్ర పోషించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక - నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' రానుంది.

